# పేదింటి కల నెరవేర్చుతున్న ప్రభుత్వం

- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం

అలంపూర్, అక్టోబర్ 7: అర్హత గల ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలాలు, ఇండ్లు ఇచ్చి వారి కలలను నెరవేర్చున్న తెలంగాణ రాష్ట్ర సీఎం పేదింటి ప్రజలపాలిట దేవుడిగా మారారని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం అలంపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయిజ మండలం ఉప్పల గ్రామ పంచాయతీలో సుమారు 230 అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే అబ్రహం, కంజ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీదైన భూములను ప్రభుత్వం పేదలకు పంచడమంటే మాములు విషయం కాదన్నారు. ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలను అన్ని రకాలుగా ఆదుకుంటున్న బీఆర్ఎస్ పార్టీని, ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప్పల్ గ్రామంలో లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం, గట్టు తిమ్మప్ప

## వాల్మీకులకు సముచిత స్థానం

ఉండవెల్లి అక్టోబర్ 7: తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకి బొయలకు సీఎం కేసీఆర్ సాముచిత స్థానం కల్పించారని ఎమ్మెల్యే అబ్రహం పేర్కొన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తాలో వాల్మీకీ కమ్యూనిటీ భవన నిర్మాణంకు శనివారం ఎమ్మెల్యే అబ్రహం, కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమప్ప, వాల్మీకి నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ నడిగడ్డలో వాల్మీకి బోయలు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. వాల్మీకి బోయల కొరకు 10సెంట్ల స్థలం, రూ.25లక్షలతో నూతన కమ్యూనిటీ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ వాల్మీకీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామ యువత

అయిజ రూరల్, అక్టోబర్ 7: గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎక్లాస్‌పురంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రాఘవేంద్రగౌడ్ (39)కు అకస్మాత్తుగా చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులకు తెలిపాడు. అతన్ని దవాఖానకు తరలించేలోపే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, కుమారుడు ఉన్నారు. విషయం తెలియడంతో గ్రామ యువత బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాగుంట స్వామికి బంగారు వితరణ



ఆలయ అర్చకులకు బంగారం అందజేస్తున్న రంగస్వామిగౌడ్ దంపతులు

కేటీదొడ్డి, అక్టోబర్ 7: మండలంలోని వెంకటాపురంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి వారికి భక్తులు బంగారం వితరణ చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా గద్వాలకు చెందిన రంగస్వామి గౌడు దంపతులు శనివారం పాగుంట వెంకన్న ఆలయానికి చేరుకుని స్వామివారికి 5గ్రాముల బంగారాన్ని ఆలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు ఉన్నారు.

## వైభవంగా రాములోరి కల్యాణం



స్వామివారి కల్యాణ వేడుకలను జరిపిస్తున్న అర్చకులు

ఇటిక్యాల, అక్టోబర్ 7: బీచుపల్లిలోని కోదండరామాలయంలో పునర్వసు నక్షత్రం రోజు శనివారం స్వామివారి కల్యాణ వేడుకలను వైభవంగా జరిపించారు. ఆలయ అర్చకులు భువనచంద్ర, దత్తు స్వామి వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణ ఘట్టము నిర్వహించారు. అశేషసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించారు. మొక్కులు చెల్లించారు. ఆలయ అసిస్టెంట్ మేనేజర్ రఘు పర్యవేక్షించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ధన్వంతరి వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు

అయిజ, అక్టోబర్ 7: మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో ధన్వంతరి వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ నిర్వహించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పట్టణానికి సమీపంలోని స్వయంభూ కట్ట కింద తిమ్మప్పస్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.



ప్రత్యేక అలంకరణలో ధన్వంతరి వేంకటేశ్వరస్వామి

# బీటీరోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత



అయిజ : పోలోని వాగుపై వంతెన పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అయిజ, అక్టోబర్ 7: అలంపూర్ నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం అయిజ పట్టణానికి సమీపంలోని మేడికొండ రహదారిలో పోలోని వాగుపై రూ.2.79 కోట్లతో నిర్మించనున్న వంతెన పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం రోడ్లకు నిధులు వెచ్చిస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె, పట్టణాలకు బీటీ రోడ్లను వేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ హయంలో బీటీ రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాలతో పల్లెల రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. ప్రతి పల్లెలో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సురేశ్, ఆంజనేయులు, హన్మంతురెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ సీతారాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మికాంతరావు, మల్లిఖార్జున్‌రెడ్డి, మేకల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి

- జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ జీవన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 7 : ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలని జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ జీవన్ అన్నారు. శనివారం వెయ్యి పడకల వి భాగంలోని జనరల్ దవాఖానలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించి ప్రత్యేక పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటునే ప్రతిఒక్కరూ మరింత అత్యధికంగా ఇతరులకు సేవ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కా ర్యక్రమంలో డాక్టర్లు రెహమాన్, గోపికృష్ణ, దినేశ్, చరణ్, సాయిదత్తా, హౌస్ సర్జన్స్ డాక్టర్ అమృత, కార్యక్రమ నిర్వాహకులు, టీఎస్ఎంఎస్ఐడీసీ అసిస్టెంట్ ఇంజినీర్ శరత్, డిప్యూటీ ఇంజినీర్ వేణుగోపాల్, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 7 : ఉపాధ్యాయ పరీక్ష (డీఎస్సీ) కోసం ఉచిత ఆన్‌లైన్ శిక్షణను అందించేందుకుగానూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర శనివారం ప్ర కటనలో తెలిపారు. ఈనెల 13వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద ఉన్న బీసీ స్టడీ సర్కిల్‌లో అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో అవసరమైన స్టడీ మెటీరియాలతోపాటు గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. వివరాల కోసం 08542-29 3790, 7416731371 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఆర్డీఎస్‌కు 290క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అయిజ, అక్టోబర్ 7: కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్ట ఇన్‌ఫ్లో 290 క్యూసెక్కులు కొనసాగుతోంది. శనివారం ఇన్‌ఫ్లో 290 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 315 క్యూసెక్కులు నమోదైంది. ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు 325 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు కర్ణాటక ఆర్డీఎస్ డీఈ శాంతరాజు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8 అడుగుల మేర నీటిమట్టం ఉన్నట్లు పేర్కొన్నారు. కర్ణాటకలోని టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 2,960 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 9,523 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 52.167 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి గాను, ప్రస్తుతం 1616.54 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు టీబీ డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**WANTED**

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

**WANTED**

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794